Title : **NAMES OF GOD**

Preached by Dr. W euGENE SCOTT, Ph.D., Stanford University
At the Los Angeles University Cathedral
Copyright (C) 2007, Pastor Melissa Scott - all rights reserved

శీర్షిక:- **దేవుని నామములు**

ప్రసంగీకులు:- డా.డబ్యూ యు జేన్ స్కాట్ పి.హెచ్ డి, స్టాన్‌ఫోర్డు యూనివర్సిటి
స్థలం:- లాస్ ఏంజల్స్ యూనివర్సిటి కెథ్రల్
కాపి రైట్ (C) 2007, పాస్టరు మెలిస్సా స్కాట్ - సర్వహక్కులుమావి

## దేవుని నామములు

ఈ ప్రసంగం నేను 21 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం బోధిస్తున్నాను. ఈ ప్రసంగం, వింటున్న మీ హృదయపు తలుపులు తడ్తుందని, ఈ 1996 వ సంవత్సరంలో ఎదుర్కోనబోయె సమస్యలలో సహాయకారిగా వుంటుదని ఆశిస్తున్నాను.

పాతనిబంధనలోని యెషయా గ్రంథము 50వ అధ్యాపములో "మీలో యొహోకు భయపడి ఆయన సేవకుని మాట వినువాడెవడు?" అని వున్నది. మనం దేవునికి భక్తి పూర్వకముగా భయపడి, ఆయనను గౌరవించి, ఆయన గొప్పతననాన్ని గురించి, ఆయనకు మన మీద సర్వహక్కులు గలవని గుర్తించిన వారి గురించి మాట్లాడు కొందాము. ఇక్కడ వున్న వారిలో దేవునికి భయపడని వారు ఉన్నారని అనుకోను. దేవుని సేవకుని మాటను మీరు తప్పకుండా అంగీకరిస్తారని నాకు తెలుసు.

" చీకటిలో నడుస్తున్నారా? వెలుగు లేదా? అనే ఈ ప్రసంగం మీకు బాగ సరిపోతుంది. మీరు చీకటిలో వెళ్తున్నారనుకోండి, అగస్మాత్తుగా లైట్స్ పోతే మీకు ఏ దిక్కున వెళ్ళాలో అర్ధం కాదు. ఈ ప్రసంగం మీలో ఎవరికి వర్తిస్తుందో నాకు తెలియదు. మీరు ఎక్కడ వుండి వాక్యం వింటున్నా, ఇక్కడ చర్చిలో కూర్చున్న వారుగాని, ప్రపంచ వ్యాప్తంగా ట.వి, రేడియోలలో వాక్యం వింటున్న వారుగాని, మీ మనసులోని భావాలు, భయాలు బయటకు కన్పించకుండాలెంతో ధైర్యంగా వున్నట్లు కనిపించటానికి ప్రయత్నిస్తున్నారు. కాని ప్రసంగం వింటున్నప్పుడు మీకు తెలుసు మీరు చీకటిలో నడుస్తున్నారని, ఎటువంటి వెలుగు కనుచూపు మేరలో లేదని. మీ మీద వున్నటు వంటి వత్తిడి ఎటువంటిది అయినా ఆర్థిక, ఆరోగ్య, పరిస్థితుల వత్తిడి గాని, మీరు ప్రేమించిన వారి గురించి కాని, తెగిపోయిన బంధాల గురించిగాని వచ్చినప్పుడు ఈ సమస్యలు రావటానికి గల కారణం అర్ధం కాదు. మీరు ఆ ప్రత్యేకమైన సమస్యలో ఉన్నారు. ఆ సమస్య మిమ్మల్ని మ్రింగి వేస్తుంది. ఒక వేళ ఏ సమస్యా మీకు లేకపోతే సంవత్సరాంతం లోగ ఏదైనా సమస్య రావచ్చు. ఎంతో మంది క్రైస్తవ బోధకులు మీరు దేవుని సరిగ్గా సేవిస్తుంటే మీకు ఈ పరిస్థితులు ఎదుర్కోనరు అని చెబుతారు. మీరు, ఎదుర్కోనే పరిస్థితులు గురించి ఎవరైన సిస్టర్‌తో గాని బ్రదర్‌తో గాని చెబితే వారు వెంటనే ఎంతో స్వనీతితో మీ వైపు చూస్తారు ఆ చూపుల్లో మీరెటువంటి తప్పులు చేశారు? ఈ పరిస్థితులు ఎదుర్కొనటానికి? అనే ప్రశ్న కనిపిస్తుంది. దైవజనులకు కూడ జబ్బులు రావచ్చు.

ఈ సమస్య, ఈ చీకటి నా జీవితంలో ఎందుకు వచ్చింది, నేను ఏమి తప్పు చేశాని మీరు అనుకోవచ్చు ఏమి చేయకూడదో నేను మీకు చెబుతాను. యోషయా 50. "వెలుగు లేకయే చీకటిలో నడచువాడు యెహోవా నామమును ఆశ్రయించి తన దేవుని నమ్ముకొనవలెను. ఇదిగో అగ్ని రాజ బెట్టి అగ్ని కొరవులను మీ చుట్టు పెట్టుకొను వారాలారా, మీ అగ్ని జ్వాలలో నడువుడి రాజబెట్టిన అగ్ని కొలవులలో నడువుడి. నా చేతి వలన ఇది మీకు కలుగుచున్నది. మీరు వేదన గలవారై పండు కొనెదరు". మనం కూడ మనకి ఎదురైన చీకటికి, ఆటంకాలకు ఈ విధంగానే ప్రతిస్పందిస్తాము. నేను కూడ అదే విధంగా సంవత్సరాల కొలది ప్రతిస్పందించాను.

నేను పైప్, సిగార్సు కాలుస్తాను. నాదగ్గర రకరకాల లైటర్స్ వుండేవి. నాకు పొగాకు, సిగర్స్ ఇచ్చే స్నేహితులు నాకు పెన్సిల్ లైటర్స్ అనే చిన్న లైటర్స్ కూడ ఇచ్చేవారు. నేను జేబులో 4,5 వేసుకొని వెళ్ళేవాడిని. అవసరానికి అవి ఎప్పుడు సరిగ్గా వెలిగేవి కావు. మరలా అగ్గి పెట్టేవాడాల్సి వచ్చేది. అవి ఎప్పుడు నిరాశపర్చువు. మా స్నేహితులు, తెలిసిన

వాళ్ళు చీకటి పడిందని అందరి కంటె ముందు నువ్వు ఫాస్ట్‌గా అగ్గిపుల్ల వెలిగించగలవని నవ్వుతారు.

నా దగ్గర ఒక కుర్రవాడు పని చేస్తున్నాడు. అతని ప్రవర్తన దేవునితో కొన్ని సంవత్సరాలుగా ఉన్న నా ప్రవర్తన లాగ ఉన్నది. ఆ కథ మీకు చెబుతాను. మాకు లేక్ ఆల్మనోర్ దగ్గర ఇల్లు వున్నది. మేము అక్కడకు విమానంలో వెళ్ళేము. విమానాశ్రయంలో మా పాత స్టేషన్ వేగన్ కారు మా కోసం రెడిగా వున్నది. కొంత దూరం ప్రయాణం చేసిన తర్వాత పెట్రోలు కోసం పెట్రోలు స్టేషన్ (బంకు) దగ్గర ఆగేము ఈ వసంతకాలంలో మొదటి సారిగా ఇంటికి వెళ్తున్నాము, ఇంట్లో కావలసిన సరకులు లేవని గుర్తు వచ్చింది. ఆ కుర్రవాని పేరు 'యాకోబు' కాదు గాని 'యాకోబు' అని పిలుచు కొందాము. యాకోబుని పిలిచి 'ఎదురు దుకాణానికి వెళ్ళి' అని, చెబుతూనే వున్నాను, అంతలోనె అతను రోడ్డు క్రాస్ చేసి, షాప్ దగ్గరకు వెళ్ళాడు. అతనికి ఆ షాపులో నుండి నాకు ఏమికావాలో తెలియదు. నా మాట పూర్తిగా వినకుండానే వెళ్ళిపోయాడు, దేవునితో నేను అలాగే వుంటాను . పాత నిబంధనలో యాకోబు కూడ అంతే. యూకోబు చేయాలనుకొనిన దానిలో తప్పేమి లేదు. యాకోబు, ఏశావులు పుట్టకముందే; " నేను యాకోబును ప్రేమించాను ఏశావుని ద్వేషించానని" దేవుడు స్పష్టం చేశాడు. దేవుడు తాను చేయాలనుకొన్నా పనిని చేసే వరకు యాకోబు ఆగలేకపోయాడు. తల్లితో కలసి దేవుడు చేయదలచు కొన్నాపనిని, దేవుడు జరిగించకముందే చేయటానికి కుట్ర పన్నేడు, తన స్వశక్తితో దేవుని చిత్తాన్ని జరిగించాలని అనుకొన్నాడు. యాకోబు అనగా 'మడిమ పట్టుకొనేవాడని' అర్థం తన తల్లి గర్భం నుండి ఏశావు మడమ పట్టు కొని బయటకు వచ్చాడు. ముందుగా తల్లి గర్భం నుండి ఏశావు వచ్చాడు, ఏశావు మడమ పట్టుకొని యాకోబు వచ్చాడు. ఏశావు ముందుగా పుట్టకూడదని యాకోబు మనసులో వున్నది. అందుకే ఏశావు ముందుగా పుట్ట కుండా ప్రయత్నించాడు. యాకోబు తండ్రి ఇంటికి తిరుగు ప్రయాణం అయినప్పుడు ఒక రాత్రంతా దేవుని దూతతో పెనుగులాడేడు. చివరగా దేవుని దూత అతని తొడపై కొట్టినప్పుడు అతడు కుంటివాడై పోరాడటం ఆపివేశాడు. కాని దేవదూతని విడవకుండ పట్టుకొన్నాడు. అప్పుడు 'దేవునిదూత అతని స్వభావాన్ని మార్చి, అతని పేరును మడిమ పట్టుకొనే యాకోబు' అని తీసివేసి 'ఇశ్రాయేలుగా మార్చాడు. ఇశ్రాయేలు అను పేరునకు 'దేవునితో పోరాడువాడు' అని అర్థము. ఇస్-ర-ఎల్ అనగా దేవునితో నడిపింపబడేవాడు ఒక క్రొత్త శక్తి ఆధీనంలో వున్నాడు. ఇప్పుడు అదే చెప్పబోతున్నాను.

మీరు సమస్యలను ఎదుర్కొంటున్నపుడు మీ స్వంతగ ఆ సమస్యని పరిష్కరించుకోవాలని అనుకొంటారు. అగ్గి పుల్ల గీచి మంట వెలిగించి ఆ చిరుమంట సాయంతో చీకటిని పారద్రోలాలని అనుకొంటారు. దేవుడు మనకిచ్చిన స్వల్ప జ్ఞానంతో దేవుని కంటే ముందుగా మనమె సమస్య పరిష్కరించగలమని అనుకొంటాము. దేవునికి అప్పగించుకొని ఓపికగా మీ సమస్య పరిష్కారానికి ఎదురుచూడండి. దేవుడు ఇక్కడ ఇచ్చిన వాగ్దానము నిజమైనది. (ఖచ్చితమైనది). మీరు ఎంత మంచి వారయినా, దేవునికి సమర్పించుకొన్నా వారైనా, మంచి పనులు చేయటానికి మీరు ఎంత ప్రయత్నించే వారయినా, మీ జీవిత ప్రయాణంలో ఒకొక్కసారి చీకటిని ఎదుర్కొనవలసి వుంటుంది. మీ సస్యలనుండి విముక్తి కొరకు మీ స్వంత జ్ఞానం, ప్రతిభలతో మీకు విముక్తి కలుగుతుందని పలువిధాలుగా ప్రయత్నిస్తున్నారా? నేను ఇంతకుముందు మా కుర్రవాడు యకోబు గురించి చెప్పినట్లు దేవుడు మీకు చెప్పక ముందే, ఆజ్ఞాపించక ముందే రోడ్డుదాటటానికి ప్రయత్నిస్తున్నారా? అలాగైతే మీరు స్వంతగా వెలిగించినచిన్న మంట వెలుతురులోనె నడవగలరు. మీరు వెలుగించినంత వెలుగే వస్తుంది అంతకంటె ఎక్కువరాదు. మనం పరిష్కరించు కోలేనటువంటి సమస్యలున్నప్పుడు మాత్రమే దేవుని వైపు చూడటం క్రైస్తవ్యం కాదు. క్రైస్తవ్యం అంటే ఒక విధానం, ఒక ప్రయాణం, ఒక దారి కనిపించకుండా వున్నా దేవుని గుర్తించి, ఆయనకు పూర్తిగా అర్పించుకొనే జీవన శైలి, ఆయన నిత్యము వున్న దేవుడు. కాని ఈ లోకం, శరీరం, సాతాను మనలను వశపరచుకొని మన మీద అధికారం సంపాదించు కొంటవి. దేవుని ఆత్మ నెమ్మది అయినది తనను ఆహ్వానించని వారికి సహాయము చేయదు. నీ స్వశక్తితో నీ సమస్యలు పరిష్కరించుకోదలచితే దేవుని ఆత్మ నీకు అడ్డురాదు. నిన్ను స్వంతగా పరిష్కరించుకోనిస్తుంది. మీలో చాల మంది ఆ పనే చేస్తున్నారు.

అగ్గి పెట్టెలు అందనంత దూరానికి నెట్టివేయండి. యాకోబు జీవితాంతం కుంటుతూ నడిచాడు. ఆ కుంటితనం దేవుడు అతనిని నడిపిస్తున్నాడని, అతను దేవుని అధికారం క్రింద ఉన్నాడు అనే విషయం యాకోబుకి గుర్తు తెస్తుంది. మనం పొరపాట్లు చేసి, వాటిని సరిదిద్దమని దేవుని వేడుకొనటం కంటె ముందే ఆయన మీద భారం వేయాలి.

మీరు ఆ విధంగా చేయనప్పుడు ఏం చేయాలి? మీ చీకటి ఎటువంటిది అయినా మీరు స్వంతగా మంట వెలుగించుకొనక ముందు  దేవుని యందు విశ్వాస ముంచండి ఆమాట చెప్పటం ఎంతో సులభం. నమ్మిక ఉంచు అనే పదం హెబ్రి భాషలో ibeteh అని అంటారు. దానికి మూలపదం beteh నిస్సహాయంగా నిన్ను నీవు తగ్గించుకొని వేరే వాని ముందు ముఖందించుకొని సాష్టాంగపడటం అని అర్ధము  అవసరతలలో దేవుని దగ్గర నీవు వుండవలసిన భంగిమ అదేనని హిబ్రూ పదం మనకి గుర్తు తెస్తుంది. ఇటువంటి సాధరణ విషయాలు చెప్పి మీ జ్ఞానాన్ని అవమాన పరుస్తున్నానేమోనని అనుకొంటున్నాను. కాని ఇటువంటి సామాన్య విషయాలు మనం మరచిపోతాము. చీకటిలో లైటర్ కోసం  వెతుక్కొంటున్నారా? నిస్సహాయంగా ప్రార్ధనతో దేవుని నామం ముందు సాష్టాంగపడండి. నేనైతే, నా దృష్టి అంతా  దేవుని నామం మీద  కేంద్రీకరిస్తాను. చివరకు నన్ను చుట్టి ముట్టిన చీకటి వైపు కూడ  చూడను. నన్ను నేను పూర్తిగా తగ్గించుకొని  ఆయన నామం  ముందు పడతాను. దేవునికి అన్ని పేర్లు ఎందుకని మీరు  అనుకోవచ్చు ప్రతి పేరు ఆయన గుణ లక్షణాలను, అనగా ఆయన ఎటువంటివాడో మనకి తెలియజేస్తున్నవి. ఈ నామముల ద్వార ఆయన స్వభావము, క్రియలు మనం తెలుసుకొంటున్నాము.

ఆది యందు దేవుడు ఎలోహిం Elohim భూమ్యాకాశాలను సృజించాడు, ఎల్ El  అనగా సర్వోన్నతుడు సర్వశక్తిమంతుడు, అన్నిటికన్నా ఉన్నతమైన వాడు అని అర్ధం.  ఎలోహిం అనునది దేవుడు మొదటిగా తనను తను వ్యక్తీకరించుకొన్న పేరు ఎలోహిం పైన ఎవరు లేరు. ఆది కాండం మొదటి అధ్యాయాల్లో బహువచనంగా చెప్పబడినది.

El-shaddai ఎల్‌షద్దాయి   ఈ ప్రసంగాన్ని నేను మదర్స్‌డే రోజున బోధిస్తాను. ఎల్‌షద్దాయి అను మాటకు తల్లి వంటి రొమ్ముగల దేవుడని అర్ధము. తల్లి తన బిడ్డకు స్తన్యం ఇస్తుంది, బిడ్డకు అన్ని అవసరాలు తీరుస్తుంది. దేవుడు తనను విశ్వశించిన అబ్రహామునకు ప్రత్యక్షమైనప్పుడు తన నామములు బయలు పరచెను.  ఈ భూమి మీద వున్నా అందరిలో తన నామములు తెలియజేయుటకు దేవుడు అబ్రహామును ఎన్నుకొన్నాడు.

మోషె నాయకత్వం క్రింద  నడిపింపబడిన ఇశ్రాయేలు  జనాంగమునకు దేవుడు సీనాయి పర్వతం మీద తనను తెలియజేసుకొన్నాడు. మోషేతో దేవుడు 'ఎల్'  సర్వోన్నతుడు అనే నామముతో మీరు నన్ను ఎరుగుదురు. కాని ఇప్పుడు నేను Yahweh 'యావె', యహోవా అనే నామమును మీకు తెలియజేస్తున్నాను. యెహోవ అనగా వున్నవాడు అని అర్ధం. .Y-H-W-H అనే  నాలుగక్షరాలు పేరు, నిరంతరనామంగా  ఆయన మనకి తెలియజేశాడు. జర్మను దేశస్తులు 'డబ్ల్యు' ని పలక లేరు అందువలన 'డబ్ల్యు' 'వి' అయింది.  ఇంగ్లీషులోకి వచ్చేటప్పటికి యావె నుండి యెహోవ అయింది.  సర్వోన్నతమైన దేవుడు, నేను యెహోవాగా బయలు పర్చుకొంటాను అని అన్నాడు. హిబ్రూ భాష సాదృశ్యకరమైన భాష. యెహోవ అనగానే మన మనోనేత్రంలో ఎటువంటి బొమ్మ కనిపిస్తుంది? నేను మీకు ఒక ఉదాహరణ చెబుతాను. మీరు తోటలో నీళ్ళు పెట్టేటప్పుడు నీళ్ళు పెట్టే ట్యూబ్‌ని బొటనవేలు చూపుడు వేలు మధ్య గట్టిగా వత్తిపెట్టితే నీరు చాలా  ఫోర్సులో బయటకు రావటానికి ప్రయత్నిస్తుంది.  మనం చేయి తీయగానే ఎంతో ఫోర్సుతో నీరు వస్తుంది. యెహోవ అంటే మనం అలాటి దృశ్యాన్ని వూహించుకోవచ్చు. వత్తి  పెట్టినపైపులో నుండి నీరు వత్తిడితో రావటానికి ప్రయత్నించినట్లు, యెహోవ తను ఏర్పరచు  కొన్నవారికి, తనను ప్రత్యక్షపరచుకొనటానికి తొందరపడుతున్నాడు. తన ప్రజల ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా వుండే గుణ లక్షణాలు కలిగిన ప్రత్యేకమైన పేర్లతో తనను వ్యక్త పరచుకొంటున్నాడు. దేవుడు తనని ప్రత్యక్ష పరచుకోటానికి, వారి అవసరాలను బట్టి వివిధ వాగ్దాన

అక్షరాలతో LORD అని వచ్చినప్పుడు ఆ పదం యెహోవాకు అనువాదం అని మీరు అర్ధం చేసుకోవచ్చు. హెబ్రి ఆరాధన క్రమంలో వాక్యం చదివేటప్పుడు వారు యెహోవా అనే నామం బదులు 'ఎడొనాయ్', ప్రభువు (LORD) అనే పదానికి పర్యాయ పదం వారు యెహోవా అనే పేరు ఉచ్చరింపరు. ఆయన ఏమై ఉన్నాడో తెలుపబడుటకు పేర్లు ఉపయోగించుకొన్నాడు. 'ఎల్' కి 'షద్దాయి' కలపటం ద్వారా సర్వశక్తిమంతుడగునయిన నేను నాప్రజలకు ప్రత్యక్ష పరచుకోవటానికి తొందరపడుచున్నానని తన స్వభావమును తన క్రియలను, మనకి తెలియ బరచుచున్నాడు.

మీ జీవితాల్లో మీరు ఎటువంటి చీకటిని ఎదుర్కోంటున్నారో మీకు తెలియదు. దైవ గ్రంధంలో యెహోవాకి చివర ఏదో ఒక పేరు కలుపబడుతుంది. మన చీకటిలో మనకి ఇవ్వబడిన యెహోవా నామములలో మన పరిస్థితికి అవసరమైన నామం తీసుకొని ఈ నామం పేరిట నేను దేవుని ముందు పడితే నా చీకటి అదృశ్యం అవుతుందని విశ్వశించాలి. జేమ్సుడన్‌గారు దేవుడు ఒక పెద్ద చెట్టు లాంటివాడు, ప్రతి ఒక్కరికీ ఆ చెట్టు మీద ఒక కొమ్మ వుంటది అని అన్నాడు. మనం చీకటి తొలగి పోవటానికి పరిష్కారాలకోసం వెతుకుతుంటాము. నేను చీకటిలో వున్నప్పుడు వెలుగే నాకు కన్పించనపుడు, నేను ముందుగ నా స్వంతగ వెలుగు వెలిగించుకోకుండ, దేవునికి గల పేర్లలో నేనున్నా పరిస్థితికి సహాయకారిగా వుండే పేరు ఉందేమోనని చూసుకొంటాను.

మీరు ఆర్ధికమైన ఇబ్బందులలో వున్నారా? యెహోవా యీరే, ఆర్ధిక సమస్యలనే చీకటిలోనుండి బయటపడే మార్గమే మీకు కనిపించుట లేదా? దేవుని ముందు నిన్ను నీవు తగ్గించుకొని, ఆయన పాదాల వద్ద పడి నోరు తెరచి యెహోవా యిరే అని వేడు కొంటే నీ ఆర్ధిక ఇబ్బందుల నుండి బయట పడగలవు. నీవు దేవుని చూడలేవు గాని, ఆయన నిన్ను చూడగలడు. కొద్దిగ ఓపిక పట్టు నేను సమకూర్చుతానని దేవుడు చెబుతాడు. యెహోవా ఈరే అను మాటకు దేవుడు సమకూర్చును అని అర్ధము.

దేవుడు ఇస్సాకును అబ్రహామునకు వర పుత్రునిగా ఇచ్చాడు దేవుడు అబ్రహముతో " నేను ఇస్సాకును తిరిగి తీసుకొంటున్నాను కొండ మీదకు అతనిని తీసుకొని వెళ్ళి అతనిని నాకు దహన బలిగా అర్పించమని చెప్పేడు. కొండ క్రింద ఇస్సాకు తండ్రితో నిప్పును కట్టెలును వున్నవి గాని దహనబలికి గొఱ్ఱె పిల్ల ఏది"? అని తానే దహనబలిగా ఇవ్వబడుతున్నానని తెలియక అడిగేడు. అబ్రహాము, ఇస్సాకు కొండ మీదకు వెళ్ళేటప్పుడు కొండ క్రింద నున్న పని వారితో " మేము దేవునికి మ్రొక్కి మరలా మీ యొద్దకు వచ్చెదము" అని అంటాడుగాని నేను ఒక్కడినే తిరిగి వచ్చెదనని అనలేదు. అబ్రహాము దేవుని దగ్గరనుండి గొప్ప వాగ్దానములు పొందగలిగేడు. తన జీవిత కాలం ఎదురు చూసి దేవుని వాగ్ధానంతో పుట్టిన ఇస్సాకును, దేవుని ఆజ్ఞ మేరకు బలి ఇచ్చుటకు సిద్ధపడ్డాడు. తాను బలి ఇచ్చినా దేవుడు చనిపోయిన ఇస్సాకును తిరిగి బ్రతికించగలడని పూర్తిగా విశ్వశించాడు. ఇస్సాకు జన్మే ఒక ఆశ్చర్య కార్యం చనిపోయిన ఇస్సాకుని మరలా జీవింపజేసి ప్రభువు మరి యెక ఆశ్చర్యకార్యం చేయగలడని విశ్వశించాడు. ఆ సందర్భములో వచ్చిన పేరు "యెహోవ యిరే". దేవుడు సమకూర్చును చూసుకొనునని అర్ధము అసాధ్యమైన పరిస్థితులలో అబ్రహాము దేవుడు సమకూర్చుతాడని విశ్వశించాడు. ఆయన తప్పకుండ సహాయం చేస్తాడు.

మీరు మీ ఆర్ధిక సమస్యల నుండి బయట పడటానికి మీ స్వంత వెలుగు వెలిగించు కొనక ముందు " నీ భారము యెహోవా మీద మోపుము ఆయనే నిన్ను ఆదుకొనును". యెహోవా యిరే

మీ సమస్య అనారొగ్యమా? మీకు గాని మీ స్వంత వారికి గాని అనారోగ్యంగా వుండి మీరు ఆ చీకటిలోనుండి బయట పడటానికి వేరే మార్గం కానరాక శతవిధాలుగా ప్రయత్నిస్తున్నారా? నేను ఇటువంటి పరిస్థితులు ఎన్నోసార్లు ఎదుర్కోన్నాను. డాక్టర్లు పరిస్థితి చేయిదాటి పోయింది, మేము ఏమి చేయలేము అని హాస్ప

అనారోగ్యం నుండి బయట పడటానకి ప్రయత్నించి బయట పడలేకుంటె మీరు చేసే ప్రయత్నాలు ఆపి దేవుని నామ మందు విశ్వశించండి యెహోవా రాఫ అనగా నిన్ను స్వస్థపరచు యెహోవాను నేనే.

కొన్నిసార్లు దేవుడు తన ప్రవక్తల ద్వారా తన ప్రజలను కొన్ని అనుభవాలలో నడిపించుతాడు. ఆ విధంగా నడిపించబడిన వారు, దేవుడు వారిని నడిపించిన రీతిని, ఆయన గొప్ప క్రియలను గమనించి, దేవునికి ఖచ్చితంగా సరిపోయె పేరు పెట్టేవారు. గతంలో దేవుడు తన ప్రజలతో ప్రవర్తించిన రీతిని గమనించిన యెషయా " నిన్ను నీవు మరగు పరచుకొనే దేవుడవు" అన్నాడు. కొన్ని సార్లు దేవుని నోటి నుండి కూడ ఈ పేర్లు వెలువడతాయి. మనం, మన అనుభవాలతో దేవునికి ఒక పేరు పెట్టేవరకు ఆయన వేచి యుండలేడనట్లు " నేను ఈ విధంగా వున్నాను"."నేను ఈ విధంగా ఉండాలని కోరుకుంటున్నాను". నేను వున్నవాడను నేను నిన్ను స్వస్థపరచు యెహోవాను అని తెలియజేస్తున్నాడు.

మిన్నెసోట విశ్వవిద్యాలయంలో ఫ్రెడ్ అనే స్నేహితుడు సైంటిస్ట్‌గా పని చేసేవాడు. బిల్లి గ్రాహమ్ గారు దేవుని విశ్వశించిన సైంటిస్ట్ అని ఆయనతో ఎన్నో సంవత్సరాలు సాక్ష్యం చెప్పించారు. ఒకసారి జార్జి ఓటిస్ అనే మరో స్నేహితుడు నాకు ఫోను చేసి ' ఫ్రెడ్ హస్పటల్‌లో వున్నాడు అతనికి కడుపులో ఏదో సమస్య ఉన్నది, ఆపరేషన్ చేస్తేగాని బ్రతకడని అంటున్నారు నీవు వచ్చి ఫ్రెడ్ తో మాట్లాడితే మంచిదని అనుకొంటున్నాను' అని అన్నాడు. నేను వెంటనే బయల్దేరి ఫ్రెడ్ దగ్గరకు వెళ్ళేను. ఒక గంట సేపు ఫ్రెడ్‌తో గడిపిన తర్వాత అతను నాకు ఇలా జరగటానికి కారణం ఏమై వుంటుంది? మనం కలిసి ప్రార్ధన చేసుకొంటే దేవుడు నన్ను స్వస్థపరుస్తాడేమోనని అన్నాడు. అందుకు నేను, ఫ్రెడ్ దేవునికి కారణం అవసరం లేదు, తాను ఏమై ఉన్నాడో చెప్పటానికి ఆయనకు కారణంతో పనిలేదు అది ఆయన స్వభావంలో భాగం మీలో ఇద్దరు తాము వేడుకొను దేనిని గూర్చి అయినను భూమి మీద ఏకీభవించిన ఎడల అది పరలోకమందున్న నా తండ్రి వలన వారికి దొరుకును. ఇద్దరు ముగ్గురు నా నామమున ఎక్కడ కూడి యుందురో అక్కడ నేను వారి మధ్యన వుందనని చెప్పేడు. కనుక మనం ఆయన చిత్తానికి వదిలి వేద్దాం మనం స్వస్థ పరచమని ఆయనను అడగనవసరం లేదు స్వస్థపరచుట ఆయన గుణం ఆయన స్వస్థపరిచే దేవుడు, మనం ఆయన చేతిలో నుండి జీవపు తాళాలు తీసుకోలేము అని చెప్పెను. ఆయన మనల్ని బాధ పడటానికి సృష్టించలేదు మనం మన స్వయం కృతంతో జీవితాన్ని కష్టాల వలయంలో నెట్టుకొంటాము. సమస్యలు కొని తెచ్చుకొంటాము. మీరు అనారోగ్యం అనే చీకటిని ఎదుర్కోనేటప్పుడు, మీ ప్రయత్నాలు మొదలు వేయక ముందు దేవా ' నేను స్వస్థపరచే వాడను అని చెప్పేవు' స్వస్థపరచుట నీ గుణం, నీ ప్రత్యేకమైన నామం యెహోవా రాఫా అను నామం మీద నిన్ను వేడుకొంటున్నాను అని ప్రార్ధించండి.

నేను ఈ రోజు ఈ చర్చిలో కూర్చుండటానికి కూడ అర్హుడను కానని భావిస్తున్నాను. మనందరికి జీవితంలో తోట్రుపాట్లు వస్తుంటాయి. పాపం అంటే దేవుని మార్గం నుండి తొలగి మనకు ఇష్టం అయిన మార్గంలోకి తిరగటం. దేవునికి మనం సమీపమయ్యే కొలది మన మనస్సాక్షి సున్నితంగా తయారు అవుతుంది. దేవునికి అంగీకారకరంగా మన జీవితం లేదేమోనని తప్పు చేసేమనే భావనలో వుంటాము. అందునే 'అమేజింగ్ గ్రేస్' అనే పాటకు విశ్వ వ్యాప్తంగా అంత గుర్తింపు వచ్చింది. మన జీవితంలో చీకటి గడియలు రావడం సర్వ సాధారణం మీరు దేవుని యందు భయభక్తులు కలిగి వున్నారు. ఆయన సేవకుని మాటకు విధేయులై వున్నారు గాని గతంలో చేసిన పొరపాట్లను సాతాను మీకు గుర్తు చేసి తప్పు చేశామనే (భావం) మీకు కలుగ చేస్తుంది. యెహోవా మనకు నీతి అయియున్నాడు. మన నీతితో ఆయనకు పనిలేదు. ఆయన నామమందే యెహోవా మన నీతి అని తెలియ పరచుకొన్నాడు. ఆయన మనలో ఉండుట ద్వారా మన పాత స్వభావాన్ని మనలో నుండి తీసివేసి మనలో నివసించాలని కోరు కుంటున్నాడు.అందుకే నేను స్వనీతి పరులైన మత సిద్ధాంతులను ఖండిస్తాను. మీరు ఎదుర్కొనే చీకటి తప్పు చేశామని భావం అంతరాత్మ గద్దిస్తున్నట్లైతే యెహోవా సిద్కెను అను నామం మందు ప్రార్ధించండి.

'నాకు నెర్వస్ బ్రేక్ డౌన్ వస్తుంది, ఏదో జరగబోతుంది' అని మీరు భయపడుతున్నారా? సైక్రియాట్రిస్ట్‌ల దగ్గరకు వెళ్ళి వేలకి వేలు ఖర్చు పెట్టుకొనక ముందు, దేవుని ముందు పడి తండ్రీ నీ పేరు యెహోవా షాలోము' అని

ఉచ్చరించు కొనండి మీ మనస్సు చీకటి వైపు కాక ఆయన నామం- 'యెహోవ షాలోము మీద కేంద్రీకరిస్తే నెమ్మది ఇవ్వగలడు బైబిల్ వాక్యం చెప్పినట్టుగా ' ఆయన నిన్ను గూర్చి తన దూతలకు ఆజ్ఞాపించును'. మరియు ఎవని మనసు నీ మీద ఆనుకొనునో వానిని నీవు పూర్ణ శాంతి గల వానిగా కాపాడుదువు' అని వున్నది.

నేను దేవునితో ఎంతో తిరుగుబాటు చేశాను. కాని నాకు తెలుసు, దేవుని మార్గంలో వెళ్తే నాకు శాంతి లభిస్తుందని; ఆయన మీకు శాంతి నను(గహిస్తాడు, ఆయన మీలో ఉన్నాడు. ఆయన మీ సమస్య కంటె గొప్పవాడు.

నేను జీవితంలో ఏంచేయాలి? ఎటువంటి నిర్ణయం తీసుకోవాలి? అవకాశాలు ఏమి రావటం లేదని అనుకొంటున్నారా? ఏదారిలో వెళ్ళాలి? దారులన్ని మూసుకొని పోయినవని బాధ పడుతున్నారా? అప్పుడు అకస్మాత్తుగా మీ కొక అవకాశం వస్తుంది. తర్వాత వెంట వెంటనే నలభై అవకాశాలు వస్తయ్యి. ఎంతమంది గమనించుకొంటారు? నేను ఉదాహరణ రీతిగా చెబుతాను. నేను నీళ్ళలో మునిగిపోతున్నాననుకోండి,మునిగిపోయే నన్ను రక్షించటానికి షిప్పు నుండి ఒక లైఫ్‌జాకెట్ విసిరివేశారు. అంతలో అకస్మాత్తుగా నలభై లైఫ్ జాకెట్స్ విసిరి వేయబడ్డాయి. నేను తలకి దెబ్బ తగులుతుందనే భయంతో దేనిని అందుకోకుండా నీళ్ళ క్రిందకి వెళ్ళేను. నేను నీళ్ళలో మునిగి చనిపోతా నేమోనని నేను భయపడుతున్నప్పుడు, నా ముందుకే వాటిలో ఒక లైఫ్ జాకెట్ వచ్చిపడింది. ఎందుకంటే యెహోవ రోహి,యెహోవ నా కాపరి ఆయన నన్ను నడిపిస్తాడు అను నమ్మకంతో నిన్ను నీవు సమర్పించుకో. తూర్పు మధ్య ఆశియా దేశాల్లో గొఱ్ఱెల కాపర్లు గొఱ్ఱెల మందకు ముందుండి నడిపిస్తారు. వాటిని వెనుక నుండి తోలరు. ''యెహోవ నా కాపరి పచ్చిక గల చోట్ల ఆయన నన్ను నడిపపించును'' ఆ మాట మీద విశ్వశించి ఇంటికి వెళ్ళి 23వ దావీదు కీర్తన చదువు కొనండి. మానవుని రచనలలో దేవుని మీద ఉన్న నమ్మకాన్ని ప్రకటించుటలో ఇది ఎంతో ఉన్నతమైన మానవ రచన అని అనుకొన్నాను. ''యెహోవా నా కాపరి'' ఆయన మిమ్మల్ని నడిపిస్తాడు. అందుకు మీరు ఒక ప్రత్యేకమైన పని చేయాల్సి వున్నది. నేను గత కొన్ని వారాలుగా ఈ అంశం గురించి బోధించాను. ''మనుష్యుడు హృదయములో విశ్వసించి నోటితో ప్రకటిస్తాడు'' దేవుని దగ్గర పడి 'తండ్రీ నీవే నా కాపరి' అని ప్రార్థించు ఆయన నీ త్రోవ సరాళం చేస్తాడు. నీకు దారి చూపిస్తాడు. ఆయన నాకు కాపరిగా ఉన్నాడు. నన్ను నడిపించాడు. 'నాకు లేమి కలుగదు'. ఆయన మీకు కాపరిగా వుంటాడు. మీ సమస్య ఎటువంటిది అయినా, ఆయన మీ కాపరిగా వుంటాడు.

'యెహోవా షమ్మా - ఉన్నవాడైన దేవుడు. ఈ పేర్లన్ని దేవుడు తన ప్రవక్తల ద్వారా తాను ఏర్పరచుకొన్న ప్రజలకు తాను ఎలాంటి వాడో తెలియ జేయుటకు, తెలిపియున్నాడు. ఈ పేర్ల మూలముగా ఆయన విశిష్ట గుణలక్షణములు మనము తెలుసుకొనుచున్నాము. నన్ను బయలు పరుచుకొనుటకు తొందరపడుతున్నానని నా ప్రజలకు తెలియచేయాలను కొంటున్నాను. అందుమూలంగా చీకటి వచ్చినప్పుడు మీకు అందుబాటులో ఏమి వున్నదో మీరు తెలుసుకొంటారు. ఈ వెలుగు చీకటి పైన వున్నా వెలుగు మీరు చూడలేరు. కాని నేను అక్కడ వున్నాను. ఆ వెలుగు కాంతివంతంగా వున్నది లేచి దానిని అందుకొనండి. యెహోవాకు ఉన్నటువంటి ఈ నామములు నేను ఎపుడో ఒకప్పుడు ఎదుర్కొనే పరిస్థితులకి తగినట్లు సరిపోతవి. యెహోవా షమ్మా ,దేవుడు అక్కడ వున్నాడనే నామం ప్రతి అవసరానికి తగినట్లు వుంటుంది. నా చీకటి ఎటువంటిది అయినా నేను ఏమి చేస్తున్నా, ఎక్కడకు పోయినా, ఆయన ఎప్పుడు నాతో ఉన్నాడు. ఆయన సర్వాంతర్యామి అని నేను విశ్వసిస్తాను. నేను ఎప్పుడు వంటరిని కాదు. ఆయన వున్నాడు. యెహోవా షమ్మా!

ద్వితీయోప దేశకాండం 33.16లో దేవుడు ఒక అసాధారణమైన పేరుతో పిలువబడ్డాడు. మోషే చివరగా పాడిన గొప్పగానములో, సైన్యముల కధిపతియగు యెహోవా, ఇశ్రాయేలీయులను ఐగుప్తు బానిసత్వము నుండి విడిపించి, అరణ్యంలో నడిపించిన విధానాన్ని తన జీవిత చివరి వర్తమానంలో పొందుపరుస్తాడు. ప్రతి నాయకుడు ఎదుర్కొనే సమస్యను మోషే ఎదుర్కొన్నాడు. ఇశ్రాయేలీయులు సణుగుకొని విసిగించారు. మోషే ఆత్మలో ఎంతో క్షోభించి, కోపంతో బండను రెండవ సారి కొట్టెను. అనగా ఒకే సారి మరణించవలసిన క్రీస్తు అను బండను రెండు సార్లు కొట్టినట్లు అయినది.

అందువలన మోషే వాగ్దాన భూమిలో ప్రవేశించు అర్హతను కోల్పోయాడు. కాని మోషే ప్రాధేయపడగా దేవుడు మోషేను 'నెబో' పర్వతం మీదకు తీసికొని పోయి దూరం నుండి వాగ్దాన భూమిని చూపించాడు. కాని

యెహోవ షమ్మా దేవుడు అక్కడ వున్నాడు అనే అంశానికి సంబంధించి ప్రసంగం చేశాడు. మోషే సీనాయి కొండమీదకు తనను రమ్మని మెరుపులు, ఉరుముల ధ్వని మధ్య తనకు ధర్మశాస్త్రం వ్రాసి ఇచ్చిన దేవుని గురించి ఇశ్రాయేలీయులతో మాట్లాడలేదు గాని "పొదలో నుండిన వాని కటాక్షము మీకు ఎల్లప్పుడు వుండును" అని చెప్పేడు. ఫరో సముఖం నుండి పారిపోయిన ఈ నలభై సంవత్సరాలలో, దేవుడు తనను విడనాడినాడని మోషే తలచాడు. అగస్మాత్తుగా అగ్ని జ్వాలలతో వున్నా పొద కనిపించింది. ఆ పొద మండు తున్నదిగాని , కాలి పోవటం లేదు. అందులో నుండి మోషేకు దేవుని స్వరం వినిపించింది. నలభై సంవత్సరాల తర్వాత మోషే ఎక్కడ వునన్నాడో ప్రభువుకి తెలుసు. ఆయన పొదలో ప్రత్యక్షమై 'మోషే' అని పేరు పెట్టి పిలిచాడు. చేదు నీటిని మధురంగా మార్చటం ఎఱ్ఱ సముద్రం పాయలుగా చేయటం, సీనాయి పర్వతం మీద యెహోవా దిగిరావటం, మిరియం కుష్టు రోగం నుండి స్వస్థత పడటం, బండను కొడితే నీళ్ళు రావటం లాంటి సంఘటనలు జరిగినా, మోషే మనసులో సజీవంగా ఉండి అతని మనసుని హత్తుకొన్న సంఘటన దేవుడు పొదలో నుండి మాట్లాడటం, అందుకే మోషే 'పొదలో వున్న దేవుడు' అని ఆయనకు పేరు పెట్టేడు. తన జీవితంలో ఏమి జరుగుతున్నా, తనని దేవుడు ఎప్పుడు విడనాడలేదని ఆ సంఘటన మోషేకు గుర్తు తెచ్చింది. 'ముళ్ళ పొదలో వున్నా దేవుడు నాలాంటి అతి సామాన్యుని దగ్గరకు వచ్చి ఆ మురికి ముళ్ళ పొదలో నుండి నన్ను పేరు పెట్టి పిలిచాడు'. 'యెహోవాషమ్మా'ఆయన ఎపుడు ఉన్నాడు. మీ చీకటి ఎటటువంటిదో నాకు అనవసరం. మీరు ఎక్కడవున్నా, దేవుడు మీ చీకటిలో వున్నాడు. మీరు ఆయన నా ముందు తలవంచి సాష్టాంగపడాలని ఎదురు చూస్తున్నాడు. మనం క్రైస్తవుల మైతే మనం దేవుని వారం ఆయన దగ్గర మనకి హక్కు వున్నది. మన అవసరాలకు తగినట్లు ఆయన గుణగణాలు తెలిపే ఆయన నామముల మీద మన భారం వేయవచ్చు. అనుదిన అవసరాలకు అయితే యెహోవా యీరె, ఆరోగ్య స్వస్థతలకైతే యెహోవా రాఫా, నడిపింపు కాపుదలలకైతే యెహోవా రోహి ప్రతి అవసరానికి యెహోవా షమ్మ అనగా దేవుడు మనకున్నాడు. నీ అవసరతను బట్టి ఇవ్వబడిన యెహోవా నామములలో నీకు తగిన దానిని తీసుకొని, ఇదినాది, దేవుడు నా కిచ్చిన వాగ్దానం నేను దీని మీదే ఆధారపడతాను. దీనిని స్వంతం చేసుకొంటానని,ఒంటరిగా దేవుని దగ్గర పోరాడు. ఆయన నా దేవుడు, ఆయన నాస్వంతం, నన్ను స్వస్థపరిచేవాడు, నాకు సమస్తము సమకూర్చేవాడు, నా సమాధాన కర్త, ఆయనే నా నీతి, నా కాపరి, ఆయన నాతో వున్నవాడు.

కాపీ రైట్ (C) 2007, పాస్టరు మెలిస్సా స్కాట్ - సర్వహక్కులు మావి